# BOARD OF INTERMEDIATE EDUCATION (AP)

## HALF YEARLY EXAMINATIONS - 2021

## JUNIOR INTER TELUGU

## MODEL PAPER

**Time: 3 Hours** **Max.Marks: 100**

**I. కింది పద్యాల్లో ఒకదాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 6 = 6**

1. తోడంబుట్టవులందఱుం ........ కావింపవే
2. ఇటనేస్పృత ........ గారాడెడిన్

**II. కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

1. ధర్మజుడు, ఇంద్రుడికి శునకం విషయంలో జరిగిన చర్చను విశ్లేషించండి.
2. శ్మశానవాటిక పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.

**III. కింది ప్రశ్నల్లో ఒకదానికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **1 × 6 = 6**

1. హాస్యం లక్షణాలను తెలపండి.
2. పంతులు గారు పత్రికల ద్వారా సంఘ చైతన్యానికి చేసిన కృషిని వివరించండి.

**IV. కింది ప్రశ్నల్లో రెండింటికి 20 పంక్తుల్లో సమాధానం రాయండి.** **2 × 4 = 8**

1. 'అంపకం' ఆధారంగా తండ్రీకూతుళ్ల అనుబంధాన్ని వివరించండి.
2. అంపకం పాఠ్యభాగ సారాంశాన్ని రాయండి.
3. 'ఊతకర్ర' కథ ఆధారంగా వృద్ధాప్యంలో ఎదురయ్యే కష్టాలను వివరించండి.
4. ఊతకర్ర కథలో రచయితను ఆకర్షించిన తండ్రీకొడుకుల అనుబంధాన్ని వివరించండి.

**V. కిందివాటిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి.** **2 × 3 = 6**

1. శునకమధిక భక్తి విడువక చనఁగన్
2. వత్స! భూలోకమును నిట్టి వారుఁగలరె
3. అధికార ముద్రికలంతరించె
4. ఏ ముద్దు నిద్రించెనో

**VI. కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **2 × 3 = 6**

1. ద్రౌపది పతన కారణాలు తెలపండి.
2. నకులుడి గుణాలను తెలపండి.
3. శ్మశానంలోని అభేద భావాన్ని తెలపండి.
4. 'సౌఖ్యంబెంత క్రీడించునో' అని జాషువా ఎందుకు అన్నారు?

**VII. కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి.** **2 × 3 = 6**

1. సందర్భ శుద్ధి లేకపోవడం వల్ల కలిగే హాస్యం గురించి తెలపండి.
2. అపహాస్యం గురించి సంక్షిప్తంగా వివరించండి.

**3.** కందుకూరి రచనలను తెలపండి.

**4.** ద్విపద ప్రక్రియ ప్రాశస్త్యాన్ని తెలపండి.

**VIII.** కింది ప్రశ్నల్లో రెండింటికి సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 3 = 6**

**1.** తిక్కన గురించి వివరించండి.

**2.** ధూర్జటి కవి గురించి తెలపండి.

**3.** గుఱ్ఱం జాషువ రచనలను పేర్కొనండి.

**4.** శ్రీరంగం నారాయణ బాబు గురించి రాయండి.

**IX.** కిందివాటిలో ఒకదానికి లేఖ రాయండి. **1 × 5 = 5**

**1.** మీ ఇంటర్మీడియట్ చదువు గురించి స్నేహితుడికి లేఖ రాయండి.

**2.** విద్యుత్ కోత సమస్య గురించి సంబంధిత అధికారికి లేఖ రాయండి.

**X.** కింది పదాల్లో నాలుగింటిని విడదీసి సంధిపేరు, సూత్రం రాయండి. **4 × 3 = 12**

1. చిగురొత్తు 2. అత్యంత 3. చేరఁబోయి 4. కవీంద్రుడు

5. ముడివోయిన 6. ఆత్మైక 7. వ్యాపకానంత 8. తీరాద్రి

**XI.** కింది పదాల్లో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి సమాసాల పేర్లు రాయండి. **4 × 2 = 8**

1. సిద్ధసాధ్యులు 2. ధర్మహాని 3. హిమాచలము 4. వేటకుక్కలు

5. తల్లిదండ్రులు 6. అభాగ్యము 7. నల్దిక్కులు 8. కాళిదాసభారవులు

**XII.** కింది పదాల్లో అయిదింటికి పద దోషాలను సవరించి సరైన రూపాలను రాయండి. **5 × 1 = 5**

1. క్రుతయుగం 2. స్మశానం 3. సనివారం 4. వుడుత 5. ద్రుశ్యం

6. బేదం 7. ఎనన్ 8. బాష 9. భాద 10. క్రుష్ణుడు

**XIII.** కింది ఆంగ్ల వాక్యాలను తెలుగులోకి అనువదించండి. **5 × 1 = 5**

**1.** Health is wealth.

**2.** Speak kind and sweet words.

**3.** New Delhi is the capital of India.

**4.** M.S.Subba Lakshmi is a great musician.

**5.** All that glitters is not gold.

**XIV.** కింది గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 × 1 = 5**

మన జానపద కళల్లో ఒకానొక విశిష్టమైన కళారూపం తోలు బొమ్మలాట. ఇది క్రీస్తుపూర్వం 3వ శతాబ్దం నాటికే ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. తెల్లటి వస్త్రాన్ని తెరగా అమర్చి దానిపై దీపం కాంతిలో బొమ్మల నీడను పడేలా చేసి బొమ్మలాటను ప్రదర్శిస్తారు. ఈ తోలుబొమ్మలు ఆంధ్రదేశంలోని ప్రాచీన ఓడరేవుల ద్వారా భారతీయులతో పాటు విదేశాలకు వెళ్లాయి. నేడు పాశ్చాత్య దేశాల్లో గొప్పగా చెప్పుకునే ఛాయా ప్రదర్శనలకు ఈ తోలుబొమ్మలే మూలం. మన దేశంలో ఈ ఆట ద్వారా భారతం, రామాయణాలను ఎక్కువగా ప్రదర్శిస్తుంటారు. ఈ ఆటలోని అల్లాటప్పగాడు, బంగారక్క, జుట్టు పోలిగాడు, కేతిగాడు లాంటి హాస్యపాత్రలు గ్రామీణుల మనసులపై ప్రత్యేకమైన ముద్ర వేశాయి. వినోదం, విజ్ఞానాన్ని పంచే ఇలాంటి కళారూపాలను కాపాడుకోవడం మన ప్రస్తుత కర్తవ్యం.

ప్రశ్నలు:

**1.** తోలు బొమ్మలాటలో ఏ కథలు ఎక్కువగా ప్రదర్శిస్తారు?

2. తోలు బొమ్మలాటలు ఎప్పటి నుంచి ప్రచారంలో ఉన్నాయి?

3. విదేశాల్లోని ఛాయా ప్రదర్శనకు మూలం ఏది?

4. మన ప్రస్తుత కర్తవ్యం ఏమిటి?

5. తోలు బొమ్మలాటలోని హాస్యపాత్రలు ఏవి?

**XV. కిందివాటిలో ఏవైనా అయిదింటికి ఏక వాక్య సమాధానం రాయండి.** **5 × 1 = 5**

1. తిక్కన ఎవరి ఆస్థాన కవి?

2. నంది ఎవరి వాహనం?

3. తిన్నని గ్రామం పేరేమిటి?

4. జాషువా బిరుదులేవి?

5. నిటాలేక్షణుడు ఎవరు?

6. కాళము అంటే?

7. సారమేయ రూపాన ఉన్నది ఎవరు?

8. త్రివిష్టపం అంటే ఏమిటి?

**XVI. కిందివాటిలో ఏవైనా అయిదింటికి ఏక వాక్య సమాధానం రాయండి.** **5 × 1 = 5**

1. దేశీ కవితకు ఒరవడి దిద్దినవారు?

2. రాయలవారి సాహితీ భవనం పేరేమిటి?

3. నారదుడి వీణ పేరేమిటి?

4. గద్య తిక్కన అని కందుకూరిని ఎవరు శ్లాఘించారు?

5. మొత్తం లోకాలు ఎన్ని?

6. కుర్చీపీట మీద కూర్చున్నవారు ఎవరు?

7. కలవారంటే అర్థం ఏమిటి?

8. కాంతం కథలు రాసిన వారెవరు?

రచయిత: ఎం.మహేశ్వర నాయుడు